బీసీ మహాధర్నా కరపత్రాలు విడుదల

బీసీ మహాధర్నా కరపత్రాలు విడుదల చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి, ఆగస్టు 27 : అధికాకంలోకి వచ్చిన ఆరునెలలలోపు కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సొకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బహిరంగ సభలో ఇచ్చిన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బీసీ మహాసభ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న కల్వకుర్తిలోని అమరవీరు స్తూపం వద్ద నిర్వహించనున్న బీసీ మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను హైదరాబాద్‌లో మంగళవారం రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ఆర్ఎస్పీతో కలిసి బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ విడుదల చేశారు. పార్టీలకు అతీతంగా బీసీ సోదరులు ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్, జర్నలిస్టుల సంఘం నాయకులు మేకల కృష్ణ, బీసీ నాయకులు అనిల్, మహేశ్, గణేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

● మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ప్రతాప్‌రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, ఆగస్టు 27 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పరిధిలోని పలు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. సింగోటం గ్రామంలోని ప్రతాప్‌రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలుసుకొని సింగోటం గ్రామానికి వెళ్లి ప్రతాప్‌రెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారికుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా పలు కుటుంబాలను కూడా పరామర్శించారు. స్థానికంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై ఒత్తిడి చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కార్యకర్తలు ఎవరు కాంగ్రెస్ ఆగడాలకు బెదరవొద్దని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఉన్నతలక్ష్యంతో చదవాలి

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజులు

డీఈవో గోవిందరాజులు

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 27 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం తాండ్ర జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతులను సందర్శించి విద్యార్థుల ప్రతిభా పాఠవాలను పరీక్షించి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. ఆయన వెంట హెచ్ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

వంగూరు, ఆగస్టు 27 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. మండలంలోని కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, ఆగస్టు 27 : గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని చాకలిగుడిసెలు గ్రామంలో రూ.3.15 కోట్లతో మంజూరైన నిధులతో చేపట్టే బీటీరోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిండి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి చాకలిగుడిసెలు వరకు మంజూరైన రోడ్డుపనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పండిత్‌రావు, ఏతా మహిపాల్‌నాయక్, లాలూయాదవ్, వెంకట్‌రెడ్డితోపాటు అధికారులు ఉన్నారు.

షార్ట్‌పుట్‌లో విద్యార్థిని ప్రతిభ

ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న సభ్యులు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 27 : రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో ఈ నెల 23,24,25 తేదీలలో జరిగిన నేషనల్ టోర్నమెంట్ షార్ట్ పుట్ పోటీల్లో పట్టణంలోని మధురానగర్ కాలనీకి చెందిన సోనీ నస్రీన్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమెను పలువురు అభినందించారు. అనంతరం అసోసియేషన్ టీమ్ సభ్యులు మెడల్‌ను ఆమెకు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా. Mahadevunipeta Village కి చెందిన Rage Ramesh Kumar S/o Rage Laxmaiah, aged 41 years, Occ: agriculture, R/o H.No. 3-51, Mahadevunipeta Village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower,** Rage Shirisha W/o Rage Ramesh Kumar, aged 32 years, Occ: House wife, R/o H.No.3-51, Mahadevunipeta Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్. మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులైన, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్డ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్. మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు వేల్పనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of house No.4-75 total extent 126 sq.yards, (105.34 Sq.mts) RCC roof ground floor plinth area 536 Sq.fts., situated within the limits of Mahadevunipeta Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Bounded by: East:** 15ft road, **West:** House of Boya Chinna Nagaiah, **North:** 30ft road, **South:** House of Katakam Ramakrishna Chary.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

కవితక్క బెయిల్‌పై బీఆర్ఎస్ సంబురాలు

అమ్రాబాద్, ఆగస్టు 27 : కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు చేయడంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబురాలు నిర్వహించారు. కవితకు బెయిల్ రావడం చాలా సంతోషకరమని బీఆర్ఎస్ కార్యకర్తలు జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నాసర్, మల్లేశ్, రవి, వెంకటేశ్, షరీఫ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఆగస్టు 27 : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్ హర్షం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో రాజకీయ కక్షలతో కవితను జైల్లో వేశారని గణేశ్ ఆరోపించారు. కడిగిన ముత్యంలా కవిత జైలు నుంచి బయటకు వస్తున్న నేపథ్యంలో ఆమెకు సాదరస్వాగతం పలుకుతున్నామన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, ఆగస్టు 27 : సుప్రీంకోర్టు ధర్మాసనం ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇవ్వడంపై అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, యువ నాయకులు వంశీనాయక్‌లు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

వెల్దండలో...

వెల్దండ, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ నాయకుడు సిద్ధదగోని రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం కవితకు బెయిల్ మంజూరు కావడంతో వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామ నాయకులతో కలిసి ఆయన సంబురాలు చేసుకొని స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

వెల్దండలో స్వీట్లు తినిపిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెరుగైన వైద్యసేవలు అందించాలి

వటవర్లపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్

● కలెక్టర్ బదావత్ సంతోష్

అమ్రాబాద్, ఆగస్టు 27 : రోగులకు మెరుగైన, పారదర్శకమైన సేవలను వైద్యులు అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం మండలంలోని వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఔట్ పేషంట్ రిజిస్టర్లు, ల్యాబ్, ఫార్మసీ, ఇన్‌పేషంట్ బెడ్స్ తదిరత వాటిని పరిశీలించి ప్రతిరోజూ ఎంతమంది రోగులు వస్తున్నారని, వైద్యం అందించే విధానం, బ్లడ్ శాంపిల్స్ పరీక్షలు చేసే విధానాన్ని సంబంధిత ఆరోగ్యాధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫీవర్‌వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాల అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న మందుల రిపోర్టుల సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఓపీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రతిఒక వైద్య సిబ్బంది పని చేయాలని ఎల్లప్పుడూ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదని మర్యాదపూర్వరంగా ప్రవర్తించాలని తెలిపారు. అనంతరం వటవర్లపల్లి, అప్పాపూర్ గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీచేసి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీవో మాధవి, ఉపతాసీల్దార్ రావూఫ్ పాల్గొన్నారు.

పరిపాలన న్యాయశాస్త్రంలో శిక్షణకు దరఖాస్తులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 27 : 2024-25 సంవత్సరానికి గానూ పరిపాలన న్యాయశాస్త్రంలో శిక్షణ పొందేందుకు జిల్లాకు చెందిన వెనుకబడిన తరగతులకు చెందిన లా గ్రాడ్యూయేట్ చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ ప్రకటనలో తెలిపారు. దేశంలో కేంద్రచట్టం, పొ విసియన్‌చట్టం లేదా రాష్ట్ర చట్టం కింద స్థాపించబడిన లేదా చేర్చబడిన ఏ యూనివర్సిటీ నుంచి అయినా, కేంద్ర విశ్వవిద్యాలయ గ్రాండ్స్ కమిషన్ గుర్తించిన విద్యా సంస్థల నుంచి అయినా లా డిగ్రీ హోల్డర్ అయి ఉండాలన్నారు. ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికీ 23ఏండ్ల నుంచి 35ఏండ్ల మించకూడదన్నారు. అభ్యర్థి గతంలో ఈ సౌకర్యం వినియోగించుకొని ఉండాలని, అభ్యర్థి తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి రూరల్‌ఏరియాలో రూ.1లక్షా50 వేలు మించకూడదని, అర్బన్ ఏరియా అయితన రూ.2లక్షలకు మించకూడదన్నారు. అభ్యర్థులు బార్ కౌన్సిల్‌లో 3 నుంచి 7 ఏండ్లు పనిచేసిన అనుభవం ఉండాలని, ఎంపికైన అభ్యర్థులకు మూడేండ్ల శిక్షణకాలంలో ఆర్థికసాయం అందజేస్తామన్నారు. నలుగురు అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయబడుతుందని, మొత్తం మూడేండ్లకు నెలకు వెయ్యి చొప్పున స్టైఫండ్, ఎన్‌రోల్‌మెంట్ ఫీజు కింద రూ.585 చెల్లించాలన్నారు. లా పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు రూ.3వేలు శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో మంజూరు చేయబడుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ కోసం జిల్లాలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్, గవర్నమెంట్ ప్లీడర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు అనుబంధం చేయబడతారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫారాలను బీసీసంక్షేమ కార్యాలయంలో సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం కార్యాలయంలో అందజేయాలని కోరారు.

వృద్ధురాలు ఆత్మహత్య

కోడేరు, ఆగస్టు 27 : చెరువులో పడి ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రాజాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఏఎస్సై ఖయ్యూం కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి దేవమ్మ(70) అనే వృద్ధురాలు కొంత కాలంగా కళ్లు తాగి ఇష్టానుసారంగా తిరుగుతండటంపై కుటుంబీకులు మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన దేవమ్మ గ్రామానికి సమీపంలో ఉన్న ఊరచెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నది. మంగళవారం ఉదయం కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టంకు కొల్లాపూర్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల ఏఎస్సై తెలిపారు.

భూ తగాదాలో వ్యక్తిపై కేసు నమోదు

లింగాల, ఆగస్టు 27 : మండలంలోని మాడాపూర్ గ్రామానికి చెందిన మద్దిలేటి అనే వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అన్నదమ్ములైన అడి వయ్య, మద్దిలేటి కొన్ని రోజులుగా భూ తగాదాలతో గొడవపడుతున్నట్లు తెలిపారు. కాగా అడవయ్య పొలంలోకి వెళ్లి మద్దిలేటి ఒక స్ప్రింక్లర్ పైపును పగలగొట్టగా ఈ విషయంపై అన్నవదినలను నానా దుర్భాషలాడి అవమాన పర్చినట్లు తెలిపారు. అడవయ్య ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి

బిజినేపల్లి, ఆగస్టు 2 : ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని సల్కర్‌పేటలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివ(16) తన ఇంట్లో కరెంట్ లేకపోవడంతో సర్వీస్‌వైర్‌ను చెక్ చేసుకుంటుండగా కరెంటుషాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించేలోపే మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడి తండ్రి భగవంతు ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

అచ్చంపేటలో భ్రమరాంబ ఆలయంలో డోలాహరణంలో భక్తులు

పెంట్లవెల్లి, ఆగస్టు 27 : మండలంలోని జటప్రోల్ మదనగోపాలస్వామి ఆలయంతోపాటు, గోప్లాపురం గ్రామంలో రామాంజనేయస్వామి ఆలయంలో యాదవసంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమిని నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను భజనలు, కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటస్వామి, గోపాల్, కురుమయ్య, హుస్సేన్, రామకృష్ణ, వెంకటస్వామి, సతీశ్ ఉన్నారు.

బిజినేపల్లిలో

బిజినేపల్లి, ఆగస్టు 27 : మండలంలోని పాలెం గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో కృష్ణాష్టమిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా డోలారోహణం

అచ్చంపేటటౌన్, అచ్చంపేట రూరల్ ఆగస్టు 27 : పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం డోలారోహణం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో శ్రీకృష్ణుని ఊంజలసేవలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో ఆలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల29న ఉట్లను కోనేరువద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగారంలో యాదవసంఘం ఆధ్వర్యంలో కృష్టాష్టమి జరుపుకొన్నారు. స్కైలాబ్ ఇంటినుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్రలీని నిర్వహించి ఉట్టికొట్టే బొల్లు సందీప్ పాల్గొన్నారు.

పంజుగులలో...

కల్వకుర్తి, ఆగస్టు 27 : కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో మంగళవారం సాయంత్రం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉట్లను నిర్వహించగా యువకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: పంజుగులలోఉట్టి కొడుతున్న యువకుడు

28న ఎస్సీగురుకులలో స్పాట్ అడ్మిషన్

అచ్చంపేట రూరల్, ఆగస్టు 27 : అచ్చంపేట ఎస్సీ గురుకుల బాలుర కళాశాలలో ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు జరగనున్నాయని ప్రిన్సిపాల్ అంజయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ మిగిలిన 32సీట్లకు అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ టీసీ, బోనఫైడ్, కుల, ఆదాయం, ఆధార్‌కార్డులతో పాటు 5పాస్ ఫొటోలతో హాజరుకావాలని ఆయన సూచించారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

పెంట్లవెల్లి, ఆగస్టు 27 : మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, కొండూరు గ్రామాల్లో మంగళవారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భాజాభజంత్రిలతో బొడ్రాయికి, పోచమ్మకు పూజలు నిర్వహించారు.

ఘనంగా గ్రామదేవత ఉత్సవాలు

కొల్లాపూర్, ఆగస్టు 27 : మండలంలోని కుడికిళ్ల , రామాపురం గ్రామాల్లో గ్రామదేవత ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి బోనం ఎత్తి డప్పుల సందడితో నైవేద్యం సమర్పించారు.

కోడేరులో..

కోడేరు, ఆగస్టు 27 : మండలంలోని కోడేరు, నాగులపల్లి. తీ గలపల్లి, నర్సాయపల్లి గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగను జరుపుకొన్నారు. ఉన్నపోచమ్మ ఆలయం వద్దకు చేరుకొని మొక్కులను తీర్చుకున్నారు.

మంచాలకట్టలో బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

బల్మూరులో..

బల్మూరు, ఆగస్టు 27 : మండలంలోని అనంతవరం, పోలేపల్లి, కొండనాగుల తదితర గ్రామాల్లో ఘనంగా బోనాలు నిర్వహించారు. పోచమ్మ, కోటమైసమ్మ అమ్మవార్లకు మహిళలు ఉపవాసాలతో మట్టికుండలను ప్రత్యేక అకర్షణగా తయారుచేశారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 27 : మండలంలోని గుడ్లనర్వ, సల్కర్‌పేట తదితర గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలను నిర్వహించారు. పురవీధులు గూండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు.

తిమ్మాజిపేటలో

తిమ్మాజిపేట, ఆగస్టు 27 : మండలంలోని వివిధ గ్రామాల్లో బోనాల పండగను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పోచమ్మ బోనాల పండగను జరుపుకొన్నారు.

చేగుంటలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లిలో ..

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 27 : మండలంలోని పెద్దకొత్తపల్లి, కల్వకోలు, సాతాపూర్, పెద్దకారుపాముల, చంద్రకల్, ముష్టిపల్లి, మరికల్, యాపట్ల తదితర గ్రామాల్లో ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి పోచమ్మ, ఈదమ్మలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జంగాచారి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఆగస్టు 27 : కల్వకుర్తి మున్సిపాలిటీ గాంధీనగర్ కాలనీకి చెందిన కొనగండ్ల జంగాచారి కుటుంబాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. జంగాచారి అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. మృతుడి అంత్యక్రియల కోసం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ షాహెద్, శేఖర్‌రెడ్డి, శివ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 27 : గ్రామ పంచాయతీలకు త్వరలో ఎన్నికలను నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని ఎంపీవో సునీత అన్నారు. మంగళవారం కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి గ్రామ పంచాయతీల వద్ద ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలోని ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి ప్లాట్ల, స్థలాల వద్దకు వెళ్లి వాటికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాలు అపరిశుభ్రంగా మారకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 27 : కల్వకుర్తి పట్టణం గాంధీనగర్‌లో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన జంగాచారి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బావండ్ల మధు, కాలనీవాసులు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.పదివేలు అందించారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం జిల్లేళ్ల గ్రామంలో గ్రామానికి చెందిన నారాయణాచారి మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ రాములు గ్రామ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం రూ.ఎనిమిది వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

ఓటరు జాబితాను సవరించాలి

వెల్దండ, ఆగస్టు 27 : మండలంలోని రాచూర్ గ్రామంలో ఓటరు జాబితాను సవరణ చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అ శాస్త్రీయ పద్ధతిలో ఓటరు జాబితా తయారు చేయడం జరగిందన్నారు. దీంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. ఒక పద్ధతి ప్రకారంలో వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాకేశ్‌రావు, సురేశ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, శివశంకర్, రాజు, కళమ్మ ఉన్నారు.

బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరం

లింగాల, ఆగస్టు 27 : బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి శారద అన్నారు. మంగళవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిణి శారద మాట్లాడుతూ 18ఏండ్ల పైబడిన అమ్మాయిలకు, 21 ఏండ్లు నిండిన అబ్బాయిలకు వివాహాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి యువత చేయూత

వెల్దండ, ఆగస్టు 27 : మండలంలోని చెర్కూర్ గ్రామంలో చెర్క బాలనర్సమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందిం